

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 10 డిసెంబర్ 2023 పేజీలు : 04


# అర్హులైన ప్రతి పేదవారికి భూ పంపిణీ

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



భూమి పట్ట అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి









**నార్పల రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి పేదవాడికి భూమిని పంపిణీ చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నియోజకవర్గం స్థాయి భూ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 424 ఎకరాలకు సంబంధించి పట్టాలను 302 మందికి అందచేశారు. 2003 ముందు ఇచ్చి అసైన్మెంట్ అయిన 1413 ఎకరాలకు సంబంధించిన 708 మందికి నిషేదిత భూముల జాబితా నుండి తొలగించి అమ్ముకునే హక్కు పత్రాలను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుభవజ్ఞుడినని చెప్పుకునే చంద్రబాబునాయుడు పేదవారికి భూహక్కు కల్పించాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దమనసుతో ఆలోచన చేసి అర్హులైన ప్రతి పేదవాడికి భూ హక్కు కల్పిస్తున్నారన్నారు. భూముల వివాదాల్లో నలిగిపోతున్న వారికి జగనన్న భూ సర్వే, భూ రక్ష కింద వివాదాలకు తావు లేకుండా భూ సర్వే చేపించారన్నారు. గతంలో భూ పంపిణీ ద్వారా ఇచ్చిన భూములను అమ్ముకునే పరిస్థితిలో లేని పేదవాడికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భూమిని అమ్ముకునే హక్కు కల్పించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. గత పాలకుల నిర్వాకంతో పేదలు అన్ని రంగాల్లో వెనుకబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. జగనన్న నాలుగున్నర ఏళ్ల పాలనలో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా పేదలే అర్హతగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి తాము ఇది చేశామని ధైర్యంగా చెబుతున్నామని గత పాలకులు ఏమి చేశారో చెప్పే ధైర్యం వుందా అని ప్రశ్నించారు. రానున్న కాలంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మరలా మన ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జెడ్‌పివైస్‌చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మిద్దె కుళ్లాయప్ప, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో దారుణం

- ❖ ఆంధ్ర అయ్యప్పభక్తులపై దూసుకెళ్లిన కారు
- ❖ ఒకరు దుర్మరణం
- ❖ ఇద్దరికి తీవ్రగాయాలు
- ❖ రాయదుర్గం నుండి పాదయాత్ర







తీవ్రంగా గాయపడిన అయ్యప్పస్వాములు, అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

**హిందూపురం/రాయదుర్గం డిసెంబర్ 9 ప్రభాతవార్త**

కాలినడకన శబరిమల పుణ్యక్షేత్రానికి వెళుతున్న రాయదుర్గం ప్రాంత అయ్యప్పస్వాములపై అతివేగంగా వచ్చిన కారు దూసుకపోయిన దారుణ సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చిక్‌బళ్లాపూర్ జిల్లా గౌరిబిదనూరు ఎస్ఐ రమేష్, అయ్యప్పస్వాములు తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గానికిచెందిన దాదాపు 40 మంది అయ్యప్ప భక్తులు కొన్ని రోజుల క్రితం ఇరుముడి కట్టుకుని పాద యాత్రగా బయలుదేరారు. శనివారం మధ్యాహ్నం హిందూపురం మండలంలోని కిరికెర శ్రీఅయ్యప్ప స్వామి సన్నిదానంలో అన్నదానం స్వీకరించి తిరిగి బయలుదేరారు. హిందూపురం - బెంగుళూరు ప్రధాన రహదారిలో కర్ణాటకలో గౌరిబిదనూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కుదుములకుంట గ్రామం వద్ద రోడ్డు పక్కన వెళుతున్న స్వాములను ఒక్కసారిగా మారుతి 800 కారు ఢీ కొంది. ఆ వెంటనే ప్రమాదానికి కారణమైన వారు కారుతోసహా అక్కడినుండి పరారయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు రోడ్డు పక్కన వెళుతున్నటికీ కారు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి యాక్సిడెంట్ చేశాడని తెలిపారు. కారు నెంబర్ కెఎ43ఎం 6750. వెంటనే స్పందించిన స్థానికులు గౌరిబిదనూరుకు బాధితులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ దుర్ఘటనలో వెంకటేష్ (55) అక్కడికక్కడే మృతి చెందగా మణికంఠ, ప్రహల్లాదలు తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కారు నెంబర్ ఆధారంగా ఆచూకి కనుగొంటామని వెల్లడించిన కర్ణాటక పోలీసులు.

# నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్



భూమి పూజ చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్

**కంబదూర్,డిసెంబర్ 9,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం మంత్రి ఉషా శ్రీ చరణ్ స్థానికి నాయకులతో కలసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సీఎం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వైసీపీ కృషి

## - ప్రజలకు మంచి చేయడంలో మేమే ముందంజ
## - రాబోయే రోజుల్లో మరిన్ని సబ్ స్టేషన్లు ఏర్పాటుకు శ్రీకారం
## - ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

**గుమ్మఘట్ట, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వంలో ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చే స్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామంలో శనివారం 33/11 లెవెన్ కెవి సబ్ స్టేషన్‌ను రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఏప్రిల్ నెలలో సబ్ స్టేషన్‌కు భూమి పూజ చేసి త్వరితగతిన రైతుల కోసం విద్యుత్ అంతరాయం కాకుండా దాదాపు 3 కోట్ల అంచనాలతో 33/11 లెవెన్ కవి సబ్ స్టేషన్‌ను నేడు ప్రారంభించామని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా రైతుల కోసం మరిన్ని సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయడానికి మేము మా వైసిపి ప్రభుత్వం మా మఉఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుంటారని తెలిపారు. రైతుల పక్షపాతిగా చెప్పుకోవడంలో సందేహం లేదని ఆయన కొనియాడారు. రైతుల పక్షాన రైతుల కోసం మరిన్ని విద్యుత్ సబ్ స్టేషన్లను, రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పించి రైతులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందు ఉంటారని అందుకే ఆయనను రైతు పక్షపాతిగా పిలవడం వచ్చిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు 33/11 కెవి సబ్ స్టేషన్లు చాలా చేశామని అడిగిన వెంటనే త్వరగా పూర్తి చేసి రైతుల పక్షాన నిలబడటం ప్రభుత్వ ధ్యేయం మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి పిఎస్ మహేష్ ఎంపిపి భవాని, ఆ గ్రామ సర్పంచు పూజారి నాగరాజు విద్యుత్ డీ శేషాద్రికుమార్ ఏఈ బాలుతోపాటు కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, నేత్రపల్లి కాంతారెడ్డి మాధవరెడ్డి భోజరాజునాయక్ సర్పంచులు రమేష్ కొట్ల ఉమేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జయరాంరెడ్డి బేలోడు రామాంజినేయులు, గుమ్మఘట్ట ర ఆజు వీరాపురం రవి భంభం స్వామితోపాటు విద్యుత్ అధికారులు, వైఎస్ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరితగతిన బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురండి

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

నగరంలోని అశోక్‌నగర్ బ్రిడ్జిన త్వరితగతిన వినియోగంలోకి తీసుకు రావా లని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించారు. నగరంలోని అశోక్ నగర్‌లో నూతనంగా నిర్మించిన బ్రిఒడ్జిని ఎమ్మెల్యే అనంత వెంకటరమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమస్య లను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సూచించిన మేరకు అలైన్‌మెంట్‌ను చేయాలని ఆదేశించారు. మురుగునీరు సాఫీగా సాగేందుకై డ్రైనేజీ పనులను చేపట్టాలని సూచించారు.

అశోక్‌నగర్ మొదటి క్రాస్‌కు వాహనాలు వెళ్లేందుకు ఎసరిగా దారి లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాహనాలు సాఫీగా సాగేలా చర్యలు తీసకుంటామని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పోరేటర్ సైపుల్లా బేగ్, ఈఈలు సూర్యనా రాయణ, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసీపీ నేతలు రవి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అంటేనే ప్రగతి.. కాంగ్రెస్ అంటే స్కాంలు

## - బిజెపి నేత చిరంజీవిరెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నేతలు

**అనంతపురం సిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

బిజెపి అంటే ప్రగతి అని.. కాంగ్రెస్ అంటే స్కాములని బిజెపి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీ విరెడ్డి పేర్కొన్నారు. ఝార్ఖాం డ్‌కు చెందిన ఎంపి ధీరజ్ సహూతో ఐటి శాఖ రూ.250 కోట్లు స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో బిజెపి ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతిని ఖండించారు. కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, కడప జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన అంతా అవినీతి మయంగా కొనసాగిందన్నారు. కాంగ్రెస్ నేతలు అధి కారంలో ఉన్నప్పుడు దేశ మంత అవినీతికి పాల్పడి దోచుకుతి న్నాం న్నారు. కాంగ్రెస్ పార్టీ అంతా అవినీతి మయమని అందుకే దేశ ప్రజలు కేవలం మూడు రాష్ట్రాలకే కాంగ్రెస్ పార్టీని పరిమితం చేశారన్నారు. నేడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటంలో మొదటి స్థానంలో నిలిచేలా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడ్డ కాంగ్రెస్ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య, లక్ష్మిదేవి, లలిత్‌కుమార్, శ్రీధర్‌చౌదరి, చంద్రశేఖర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి ధర్మాన్ని పాటించాలి

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు





న్యాయమూర్తి మన్మధరావుకు స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్‌పి , మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు

**హిందూపురం టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

న్యాయవాదులు వృత్తి ధర్మాన్ని పాటించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు అన్నారు. హిందూపురం బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు శనివారం ఆయన హిందూపురం పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి, సత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి, తదితరులు హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావుకు పుష్పగుచ్చం అందచేసి స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదులు క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో పనిచేస్తే వృత్తిలో రాణించేందుకు అవకాశం వుంటుందన్నారు. న్యాయవాద వృత్తి ఎంతో కఠినమైందని అయితే నైపుణ్యత పట్టుదలతో ముందుకెళితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. నిరుత్సాహపడకుండా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ముందుకెళితే విజయాలు సాధించవచ్చున్నారు. జూనియర్ న్యాయవాదులు వృత్తి పట్ల అంకితభావంతో వుండి తగిన మెలకువలను సీనియర్ల నుండి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కక్షదారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ ఎప్పటికప్పుడు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరమైన మేరకు ఉపయోగించుకోవాలని గతంలో కంటే ప్రస్తుతం అనేక సౌకర్యాలు న్యాయవాదులకు కక్షదారులకు అందుబాటులో వున్నాయని మన్మధరావు తెలిపారు. ఇందులో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు నాగభూషణరావు, రామచంద్రారెడ్డి, సుదర్శన్, సిద్ధు, తదితరులు స్థానిక కోర్టులో నెలకొన్న సమస్యలపై పరిపాలన న్యాయమూర్తికి వినతిపత్రం అందచేశారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్మధరావును ఘనంగా సన్మానించారు.

## వివాహ వేడుకల్లో మాజీ మంత్రి కాలవ...

కణేకల్లు, డిసెంబర్ 09 ప్రభాతవార్త:



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి కాలవ

మండలంలోని తుమ్మి గనూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కటమ్మెకొట్రి కుమారుడు వివాహ రిసెప్షన్‌లో శనివారం తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మూడు ముళ్ల బంధంతో ఏకమైన మీరిరు కలకాలం అన్యోన్యంగా జీవించాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, నాగార్జున, ముజ్జు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దీపోత్సవం...

రాయదుర్గం, డిసెంబర్ 09 ప్రభాతవార్త:



ప్రత్యేక అలంకరణలలో ఉన్న స్వామివారు...

మండలంలోని మల్లాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ విప్రమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక మాసం శనివారం స్వామి నక్షత్రం సందర్భంగా కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు శ్రీ రామూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో శ్రీ ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి శ్రీ స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాబిషేకం, పుష్పాలంకరణ, నైవేద్యం పూజలు నిర్వహించారు.



ఆలయంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

సాయంకాలం పురోహిత బృందం వారిచే అఖండ దీపారాధన ప్రారంబించారు. కార్తీకదీపం ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన మహిళలు సామూహిక దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిఎం.తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్ర, కోశాధికారులు జీఎం. నరసింహులు, ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు గురునాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుకు నేలకొరిగిన బీరకాయ పంట...



నెలకొరిగిన బీరకాయ పంట....

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

మండలంలో శనివారం తెల్లవారుజామున తుఫాను వల్ల కురిసన మరియు అతివేగంగా వీచిన గాలి వల్ల బీరకాయ పంట నేలకొరి గింది. మండలపరిధిలోని కదరంపల్లి గ్రామానికి సంబంధించిన రైతు తన పొలంలో బీరకాయ సాగు చేశారు. అందులో తుపాను వల్ల సుమారు రెండు ఎకరాలు పంట దెబ్బతినడంతో దాదాపు రూ.2లక్షలు నష్టంవాటిల్లినట్లు ఆయనవాపోయాడు. పంటపరిశీలించి ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఆ రైతు ప్రభుత్వాన్ని కోరాడు.

## ఆగిపోయిన నిర్మాణ పనులు...

**ప్రజా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు..**

**అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష చేపడుతానన్న మాజీ వైస్ ఛైర్మెన్ కడ్డిపూడి మహబూబ్‌బాషా.**



ఆగిపోయిన పనులను చూపుతున్న మాజీ వైస్ ఛైర్మెన్ మహబూబ్‌బాషా

రాయదుర్గం, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో కొత్త సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు అటక్కెకాయని, నిర్మాణ దశలో ఉన్న పనులు సైతం ఎక్కడిక్కడే ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైస్ ఛైర్మెన్ వలీబాషా ప్రాతినిధ్యం వహిస్తున్న 5వ వార్డులోని చాకలివీధి, ఓబులాచారి రోడ్డు, జమ్మానువీధిలో రెండు నెలల క్రితం సిసిరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని ఇళ్ల ముందు మెట్లు ఇతర నిర్మాణాలు జేసిబిలతో తొలగించారు. ఇప్పటిక వరకు మళ్లీ ఆ వీధివైపు మున్సిపల్ అధికారులు సైతం తిరిగి చూడలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఇళ్లలోకి వెళ్లాలంటే స్థానికులు నానాయాతన పడుతున్నారన్నారు. వృద్దులు, చిన్నారుల పరిస్థితైతే మరింత కష్టంగా మారిందని స్థానికులు తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లువేసి బాగు చేస్తానని ఆశించామని కానీ పురపాలక సంఘం అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో కొత్త కష్టాలు వచ్చిచేరాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. 5వ వార్డు మాజీ కౌన్సిలర్, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్‌బాషా శనివారం ఆ ప్రాంతంలో పర్యటించారు. టిడిపిప్రభుత్వంలో తాము అభివృద్ధి పనులు చేసి చూశామని ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు కలిగించలేదన్నారు. చేతనైతే అభివృద్ధి పనులు చేసి చూపించాలని, ప్రజలను రెండు నెలలుగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. డ్రైయినేజీలు, రోడ్లువేస్తామని వైసిపినేతలు మాయమాటలఉ చెప్పి తూతూ మంత్రంగా ఇళ్లముందు మెట్లు పడగొట్టిన తర్వాత పనులు ఆపేసి వెళ్లిపోవడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. 8రోజుల్లోగా 5వ వార్డులోని పెండింగ్ పనులు పూర్తి చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు తాను దీక్షలు చేపడతానని ప్రకటించారు.

## రాజరాజేశ్వరి ఆలయంలో ధాత్రి హోమం, కార్తీక వనభోజనం

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 09 ప్రభాతవార్త:



ఆలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం...

మండల పరిధిలోని బొమ్మక్కపల్లి గ్రామం వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో శనివారం ధాత్రి హోమం మరియు కార్తీక వనభోజనం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వకులసాలి సమాజం(చేనేత), శ్రీ పాండురంగస్వామి యువజన సంఘం, శ్రీ రుక్మిణి మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్తీక దామోదర నారాయణస్వామి ధాత్రి హోమం చేపట్టారు. ఉసిరి చెట్టుకు, రాజరాజేశ్వరి దేవికి పూజలు నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, కార్తీక వనభోజనం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వకుల సాలి సమాజ అధ్యక్షులు కాంబ్లే నగేష్ ప్రచురించిన 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వకుల సాలి సమాజానికి చెందిన ప్రతినిధులు, సమాజ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా నరసింహమూర్తి ఎంపిక

లేపాక్షి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



నరసింహమూర్తి

లేపాక్షి మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షునిగా ఓబులాపురం నరసింహమూర్తిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అధికారిక గా నరసింహమూర్తిని పార్టీ మండల అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ తాను చేసిన సేవలను బిజెపి పార్టీ గుర్తించి రాష్ట్ర అధినాయకత్వం తనను గుర్తించి మండల అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు. మండలంలో బిజెపి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి మెలిసి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. తనను బిజెపి మండల అధ్యక్షునిగా నియమించడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనకు సహకరిస్తున్న మండల బిజెపి నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పి.సడ్లపల్లిలో గోపూజ

**- కైవారం తాతయ్య రథోత్సవం**

లేపాక్షి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని పులమతి సడ్లపల్లి గ్రామంలో హిందూపురం పట్టణానికి చెందిన సద్గురు శ్రీయోగి నారాయణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ మహేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో శనివారం శ్రీక్షేత్రం కైవారం తాతయ్యకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం గురుపూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోమాతకు విశేష పూజలు నిర్వహించారు. గ్రామంలో కైవారం తాతయ్య రథోత్సవం కార్యక్రమం భక్తజన సందోహం మధ్య కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతను ఊరేగింపుగా తీసుకువెళుతూ నగర సంకీర్తన కావించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, భజన బృందాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో పెద్దలు నాగరాజు, నారాయణప్ప, రాము, సూరన్నస్వామి, రాజప్పస్వామి, గంగాధరస్వామి, పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఎంబిఎ కళాశాల విద్యార్థికి 3 స్వర్ణపతకాలు

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



విజేతను అభినందిస్తున్న దృశ్యం

పట్టణంలోని పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్య అభ్యసిస్తున్న జయసాయి సుభాష్ అనే విద్యార్థి 3 స్వర్ణపతాకాలు సాధించారు. ఎస్‌కె యూనివర్సిటీ మైదానంలో జరిగిన పోటీల్లో ఇతను పరుగు పందెంలో రెండు స్వర్ణపతాలు, డిస్కస్‌త్రోలో మరొక స్వర్ణం సాధించారు. దీంతో కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, బాబాఫకృద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## ఊబిచెర్ల మాజీ సర్పంచు మృతి

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



మాజీ సర్పంచు మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని ఊబిచెర్ల గ్రామ మాజీ సర్పంచు, వైస్ఎంపిపి భర్త అయిన లక్ష్మినారాయణ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. నెల రోజులుగా కర్నూల్‌లో చికిత్స పొందుతున్న ఆయన అక్కడే మృతి చెందారు. ఆయన మృతి పట్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంకు మాజీఛైర్మన్ పామిడి వీరా, సర్పంచు చిదంబరి, కౌన్సిలర్ వరదరాజులు, తదితరులు తమ సంతాపాన్ని వక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని వారు కొనియాడారు.

## పునరుత్పాదకశక్తి వనరులను వినియోగించాలి

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



గేట్స్‌లో వక్తలు మాట్లాడున్న దృశ్యం

నాలుగు దశాబ్దాల నుండి ప్రకృతి వాతావరణంలో నెలకొన్న కాలుష్యం వల్ల ప్రకృతి వాతావరణం కలుషితమవుతోందని వాటిని నివారించేందుకు పునరుత్పాదకశక్తి వనరులను వినియోగించాలని వక్తలు పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పర్యావరణ మార్పులు, ప్రకృతి వైపరిత్యాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వాతావరణ పరిరక్షణ ప్రచారకర్త నరసింహారెడ్డి మాట్లాడుతూ యువత సమగ్ర ఆలోచన విధానంతో సాంకేతిక విజ్ఞానంతో పరా్యవరణను పరిరక్షించాలన్నారు. ప్రకృతి వనం వ్యవస్థాపకులు ప్రసాద్ మాట్లాడుతూ సేంద్రీయ విధానం ద్వారా వ్యవసాయంతో భూములు సారవంతం చేయవచ్చని ఆ దిశగా రైతులు ఆలోచించవచ్చన్నారు. కెమికల్స్ లేని ఆహారపదార్థాలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించండి

**-13, 22 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలో పీపీసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్**

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటిస్తున్న ఉరవకొండ పీపీసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్

పిల్లలు, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని ఉరవకొండ పీపీసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్ సూచించారు. శనివారం ఆయన పట్టణంలోని 13, 22 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌కు పిల్లలు ఎంతమంది వస్తున్నారని, సెంటర్ పరిధిలో గర్భవతులు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా, పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ తదితరాలను పరిశీలించి కాసేపు పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బ్యాళ్ల ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు అంగన్‌వాడీ కేంద్రానికి తప్పక వచ్చి ఇక్కడ విద్యాభ్యాసం చేసేలా చూడాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకులపైనే ఉంటుందన్నారు. విధి నిర్వహణలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అప్పగించిన పనిను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

**-సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీలో ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప**

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప

గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు వారి ఆరోగ్యాన్ని మెరుగు పర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప అన్నారు. మండలంలోని 19 సచివాలయాలకు శనివారం ఆయన రెండు మెన్ క్రికెట్ కిట్స్, ఒక వాలీబాల్ సెట్, ఆరు షటిల్ రాకెట్స్, ఒకటి షటిల్ నెట్, 3 షటిల్ కాక్ బారెల్స్, రెండు రింగ్స్‌తో కూడిన ఆడుదాం ఆ ంధ్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప మాట్లాడుతూ ఈనెల 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3వ తేదీ వరకు క్రీడా పోటీలు కొనసాగుతాయన్నారు. ఈ పోటీల్లో 15 సంవత్సరాల వయసు పైబడిన ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా పిరమిడ్ ధ్యానకేంద్రం 30వ వార్షికోత్సవ ధ్యాన సంబరాలు

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త



అమ్మతొలి దైవం విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన

పట్టణంలోని లోబ్‌సాంగ్ రాంపా పిరమిడ్ ధ్యాన కేంద్రం 30వ వార్షికోత్సవ ధ్యాన సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. దివంగతులు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ, ధ్యాన కేంద్రం వ్యవస్థాపకులు బ్రహ్మర్షి జి.వెంకటేష్ స్మరించుకొంటూ స్వర్ణమాల పత్రీజీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు కొనసాగగా ఏఆర్ ఏఎస్పీ ఎ.హనుమంతు, అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ యం.తిమ్మయ్య ముఖ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం ఉరవకొండ స్పిరుచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో మహాకరుణ శాకాహార ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా పెద్దఎత్తున కొనసాగింది. సాయంత్రం అమ్మ తొలిదైవం సామాజిక సాంస్కృతిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, సాంస కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ చిన్మయ మిషన్ స్వామి ఆత్మవిదానంద సరస్వతిచే భగవద్గీత ఉపన్యాసం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక తదితర ప్రాంతాల నుండి ధ్యానులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## ఆసుపత్రుల్లో కాన్పులే సురక్షితం

**-పీఎంఎస్ఎంఎ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ఞ**

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఇంటివద్ద కాన్పులు సురక్షితం కాదని ఆసుపత్రుల్లో కాన్పులే సురక్షితమని డాక్టర్ మనోజ్ఞ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో శనివారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఎ) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ఞ మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యులచే పరీక్షలు చేయించుకోవాలని, నిత్యం పౌష్టికాహారం భుజించాలని సూచించారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేనని గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని పీసీ పీఎన్‌డీటీ చట్టం గూర్చి వివరించారు. ఈ సందర్భంగా సిబ్బంది గర్భవతులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు, బ్లడ ప్రజర్, ఇతరత్రా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ల్యాబ్ టెక్నీషియన్ ఏస్తర్, స్టాఫ్ నర్సులు సరస్వతి, సునీత, జీనతున్నిసా పాల్గొన్నారు.

## పంచాయతీలో వేలం వేసిన ఇనుము తుక్కు 6,430 కేజీలు

**-పంచాయతీకు రూ.1.49 లక్షలు సమకూరిన ఆదాయం**

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త



తూకం వేయడానికి సిద్ధం చేసిన ఇనుము తుక్కు

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో ఈనెల 5వ తేదీన వేలం వేసిన ఇనుము తుక్కు 6,430 కేజీలుగా నమోదైందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. వేలంలో కేజీ 23.5 రూపాయల ప్రకారం ఇనుము తుక్కును దక్కించుకున్న గుజిరీ వ్యాపారి అబ్దుల్ రహిమాన్ శనివారం సర్పంచ్ మీనుగ లలిత పర్యవేక్షణలో ఇనుము తక్కును తీసుకెళ్లి తూకం వేయించడం జరిగిందన్నారు. మొత్తం 6,430 కేజీల్లో 70 కేజీలు వ్యర్థాలుపోనూ పంచాయతీకు 1,49,460 రూపాయలు ఆదాయం సమకూరిందని కార్యదర్శి వివరించారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలి..

ధర్మవరం,డిసెంబర్ 9,ప్రభాతవార్త:



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు (డిసివిసి)తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల కాలేజీ గ్రౌండ్ నందు స్వచ్ఛ మైదాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసివిసి గౌరవ అధ్యక్షులు గోరకాటి పెద్దారెడ్డి, ముఖ్య అతిధులుగా సిద్ది రాజేష్, కౌన్సిలర్లు గజ్జల శివ, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర డిసివిసి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసివిసి యొక్క ప్రయోజనాలు, విధి, విధానాలు గూర్చి వివరించారు. అనంతరం పాఠశాల గ్రౌండ్ నందు గేట్లు ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చు 20 వేల రూపాయలను విరాళంగా ఇచ్చిన సిద్ది రాజేష్‌ను డిసివిసి కమిటీ ఘనంగా సన్మానించారు. తదుపరి సాయి నగర్‌లో గల శిరిడి సాయి సేవా సమితి వారు 100 మందికి అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫజికల్ డైరెక్టర్‌కు, మున్సిపల్ శాఖ కమిషనర్‌కు, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్, మున్సిపల్ సిబ్బందికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి రోజు గ్రౌండ్‌కు వచ్చు క్రీడాకారులు, పాదాచార్యులు, గ్రౌండ్‌ను శుభ్రపరుచుకోవాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివిసి సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

**- సవితమ్మ బికె సాయిని ఘనంగా ఆహ్వానం పలికిన సర్పంచు మంజునాథ్ గ్రామస్తులు**





కనకదాసు జయంతి సందర్భంగా కంబాలపల్లి గ్రామంలో జ్యోతులు మోస్తున్న సవితమ్మ, కనకదాసు జయంతి సందర్భంగా బికె సాయికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

రొద్దం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

శనివారం భక్త కనకదాసు జయంతి కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సవితమ్మ బికె.పార్థసారథి తనయుడు బికె సాయి కళ్యాణ్‌ను సర్పంచు మంజునాథ కులస్తులు గ్రామస్తుల ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బిధాని పల్లి గ్రామంలో భక్త క నకదాసు జయంతి తేదేపా నాయకులను వైఎస్ఆర్‌సిపి నాయకులను మండలంలోని కులస్తులను తప్పెట్లతో మేళతాలాలతో టపాసులు పేలుస్తూ ఆహ్వానం పలికారు. అశేష పూజా కార్యక్రమంలో నిర్వహించి వచ్చిన వారందరికీ తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఉదయాన్నే గ్రామంలోనే మహిళలు యువతులు పురవీధులను గుండా జ్యోతులను మోస్తూ వారి మృక్కులను తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కులస్తులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యావినాశకర విధానాలు అవలంభిస్తున్న ప్రిన్సిపుల్ సెక్రెటరీ

**- ఎపిటిఎఫ్ పూర్వప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్**





సమావేశంలోమాట్లాడుతున్న ఎపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ , హాజరైన ఎపిటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు

కొత్తచెరువు, డిసెంబర్ 09, ప్రభాతవార్త

పాఠవాలల పర్యవేక్షణలో నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రిన్సిపుల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ ఉపాధ్యాయులను, ఉన్నతాధికారులను తూలనాడుతూవిద్యా వినాశకర చర్యలు చేపడుతున్నాడని ఎపిటిఎఫ్ పూర్వ ప్రధానా కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ పేర్కొన్నారు. సంస్థాగత కార్యక్రమాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రిన్సిపుల్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యారంగాన్ని ప్రైవేటీకరణవైపు మళ్ళించే విధంగా పాఠశాలల్లో కంటే రాత్రిళ్ళు విద్యార్థులు ఇళ్ళ దగ్గర పర్యవేక్షణలు చేస్తూ ప్రజల్లో ప్రభుత్వ విద్యారంగ గౌరవాన్ని తగ్గిస్తూ మాట్లాడడం ఆక్షేపనీయమన్నారు. 1వ తేదీనే జీతాలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి జిపిఎస్ ప్రతిపాదన తెచ్చారని, ఇది ఉపాధ్యాయులకు ఎంతమాత్రం ఆమోద్యయోగ్యం కాదన్నారు. పాతపెన్షన్ పునరుద్ధరణ చేసేవరకు ఉద్యమబాటను వీడబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా విచ్చేసిన రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, గౌరవాధ్యక్షులు పి.వి.మాధవ్, అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా చంద్ర, సబ్ కమిటీ సభ్యులుగా రవీంద్రారెడ్డి, బలరాముడు, ఎంజారప్ప, భానుప్రియ, రాజశేఖర్, లతారామకృష్ణ, నాగేశ్వరీ, ఆది, బయన్న, నారాయణ, గంగాధర, రామకృష్ణ, లీలారాణి, మల్లికార్జున, రామదాసు నాయక్, రవిశేఖర్లు, జిల్లా ఆడిట్ కన్వీనర్‌గా వై.నాగభూషణ, ఆడిట్ కమిటీ కో కన్వీనర్‌గా నలుగురు కార్యవర్గ సభ్యులు, ఆరుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 190 నెలల డిఎ బకాయి చెల్లించాలి

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



పెన్షనర్ నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్రంలో పెన్షనర్లకు రావాల్సిన 190 నెలల డిఎ బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, కుళ్లాయిబాబులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జెపిసి నాయకులు బకాయిలు చెల్లించేస్తామనే తప్పా అమలుకు నోచుకోలేదన్నారు. అందుకే ఆంధ్ర పెన్షనర్ల పార్టీ స్థాపించడ మైందని తద్వారా పోరాటాలు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు స్వరా ్ణంభ, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, ఫకృద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్‌అదాలత్ - 659 కేసులు పరిష్కారం

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తిలోని కోర్టు ప్రాంగణ సముదాయంలో శనివారం నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో 659 కేసులు పరిష్కారమయ్యాయి. దాదాపు కోటి 38 లక్షల మేరకు పరిహారాలు, జరిమానాలు విధించబడ్డాయి. అదనపు జిల్లా జడ్జి సాధుబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 10 ఆక్సిడెంట్ కేసులకు 85 లక్షల మేర పరిహారాన్ని బాధితుల కు అందించారు. ఎక్సైజ్ కేసులు 25, ఇపి కేసులు 6, జరిమానాలు విధించబడే 560 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి కాశీవిశ్వనాథాచారి, జెఎఫ్‌సిఎం దీప్తి, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

03ATP09_03ATP09.qxd 09-12-2023 PM 11:06 Page 1



## శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు



భజన, కీర్తనలు చేస్తున్న భూమయ్య గారిపల్లి చెందిన భజన మండలి బృందం



అన్నదాన కార్యక్రమ ఉభయదారు లకు సన్మానిస్తున్న ఆలయ ఈఓ, ఆలయ చైర్మెన్

నల్లచెరువు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:
మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ ఈఓ రామాం జినేయులు, ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డిల ఆధ్వ ర్యంలో కార్తీక మాసం సంద ర్భంగా ఉదయం ప్రత్యేక ఏర్పా టు చేయడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు ఆంజనేయదాస్, ధనుంజయల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి మంగళ స్నానాలు, పాలా భిషేకం, గంధం, కుంకుమ, తమలపాకులతో ప్రత్యేక పూజలు, సుగంధ ద్రవ్యాల ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు స్వామివారి దర్శించుకునేందుకు భక్తి శ్రద్ధలతో క్యూలైన్ లో వేచి ఉండి స్వామివారి దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా పులివెందుల భక్త బృందం వారి చే భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం శనివారం సంద ర్భం గా స్వామివారి దర్శనంకు విచ్చేసిన భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భూమయ్య గారిపల్లి భూమిరెడ్డి, రామచంద్రారెడ్డి, సతీమణి జయదేవమ్మ, వీరి సోదరుడు రాఘవేందర్‌రెడ్డి, శారదమ్మ, వారి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు సూర్యానారాయణ, భజన భక్త బృందాలు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథస్వామికి ఆకుపూజలు



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
మండలంలోని ఆలూరుకోన లో శనివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి శనివారం పురస్క రించుకుని ఉదయం అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు, ఆకుపూజలు, అర్చన లు తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజ నేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజ లు జరిపారు. భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనా లు చేశారు. ఏర్పా ట్లను ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీంలు పర్యవేక్షించారు.

## గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త
గర్భవతులు క్రమం తప్పకు ం డా వైద్యపరీక్షలు చేయించు కోవా లని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరో గ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తన పేర్కొన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధా నమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన 44 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, జాగ్రత్తలు, సూచనలు తదితర విషయాలను వివరించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, తల్లి పాల ప్రాముఖ్యత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, ప్రభుతాసుపత్రిలో జరిగే ప్రసవాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేశారు. రక్తహీనత కలిగిన గర్భవతులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. కార ్యక్రమానికి హాజరైన వారికి కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఆత్మరామ్‌రెడ్డి సొంత ఖర్చుతో భోజన వసతిని కల్పించారు. ఈ కార ్యక్రమంలో పిహెచ్‌ఎన్ దీనాకుమారి, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ హరి, హెల్త్ అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి, ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు



పేదలకు నిత్యవసర సరుకులను చేస్తున్న టీడీ కేశవరెడ్డి

నల్లమాడ, డిసెంబర్ 09 ప్రభాతవార్త,
ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతీ జన్మదిన వేడుకలను శనివారం నల్లమాడ ఘనంగా జరుపుకు న్నారు. వైఎస్ భారతీ జన్మదిన సంధర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత టిడి క్రిష్ణసుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది నిరుపేదలకు 5రకాల నిత్యవసర సరుకులను సోదరుడు టీడీ కేశవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్‌ను కట్ చేసి బ్రెడ్డు ముక్కలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.
అనంతరం స్థానిక ప్రభుత్వాసు పత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ సామాజిక సేవలో కలిగే ఆత్మసంతృప్తి ఎందులోనూ పొందలే మని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ తోటివారికి సేవచేయాలనే సద్గుణాన్ని అలవర్చుకొని జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యంకమంలో వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి, పొర కల రామాంజి నేయులు, ఏఎన్ చంద్రశేఖరెడ్డి,చిన్నాదేవి, నరేందర్‌రెడ్డి, షంషీర్, ప్రకాష్, గణేష్,లక్ష్మినారాయణ, దావూద్, నంద,శంకర, అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిని కలిసిన వడ్డెర్లు



మాజీ ఎంపిని సన్మానించిన దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త
అమడగూరు మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు వలిపి కిష్ట ప్ప ఆధ్వర్యంలో శనివారం హిందూ పురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలు వా, పూలమాలతో సన్మానించా రు. పార్టీ బలోపేతం గురించి ఎంపి నిమ్మల కిష్టప్ప ఆరా తీసినట్లు తెలిపారు. 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీగా విజయం సాధిస్తుందని మళ్లీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు రాబోవు రోజుల్లో బాగా కష్టపడి పార్టీ గెలుపు కోసం పనిచే యాలని మాజీ ఎంపి వారికి సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ట్రేడింగ్ కమిటీ సభ్యులు అంగడి అమర, మాజీ ఎంపిపి రామచంద్ర, సీనియర్ నాయకులు వలిపి రామచంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాలదారులకు కొనసాగుతున్న భిక్ష



భిక్షలో పాల్గొన్న మాలదారులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
కార్తీకమాసం పురస్కరించు కుని శివమాల, అయ్యప్పస్వా మి మాల ధరించిన మాల దారు లకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శివాల యంరోడ్డులోని శ్రీఅయ్యప్ప స్వా మి ఆలయంలో మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. మాల దారులు శ్రీ అయ్యప్పస్వామికి అర్చనలు తది తర పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భిక్షలో పాల్గొన్నారు. హాజ రైన మాలదారులకు రమేష్‌రెడ్డి స్వయంగా భోజనం వడ్డించారు. వందలాది మంది మాలదారులు భిక్షలో పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ



మేనిఫెస్టో గురించి వివరిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
పట్టణంలోని కృష్ణాపురం 6,7 రోడ్లలో శనివారం నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, జనసేన నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతోనే ఆత్మసంతృప్తి-టీడీ కిట్టు

నల్లమాడ డిసెంబర్ 09 ప్రభాతవార్త,
సామాజిక సేవలో కలిగే ఆత్మసంతృప్తి ఎందులోనూ పొందలేమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ టిడి క్రిష్ణసుమంత్‌రెడ్డి (కిట్టు) పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ తోటివారికి సేవచేయాలనే సద్గుణాన్ని అలవర్చుకొని జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి జన్మదిన వేడుకలను టిడి క్రిష్ణసుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చర్చిలో నిరుపేదల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు 5రకాల నిత్యవసర సరుకులను సోదరుడు టీడీ కేశవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం స్థానిక చర్చిలో కేక్‌ను కట్ చేసి బ్రెడ్డు ముక్కలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి, పొరకల రామాంజినేయులు, ఏఎన్ చంద్రశేఖరెడ్డి,చిన్నాదేవి, నరేందర్‌రెడ్డి,షంషీర్, ప్రకాష్, గణేష్,లక్ష్మి నారాయణ, దావూద్, నంద,శంకర, అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదిరిలో అగ్రిగోల్డ్ బాధితుల సత్యగ్రహ దీక్ష



సత్యగ్రహ దీక్షలో పాల్గొన్న అగ్రిగోల్డ్ బాధితులు

కదిరి టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కదిరి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితులు సత్యగ్రహ దీక్ష చేపట్టారు. నియోజకవర్గ అధ్యక్షులు అప్సర్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జరిగిన దీక్షకు ఏఐఎస్ఎఫ్, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి మిగిలిన మూడు నెలల కాలంలో డిపాజిట్ల మొత్తాన్ని చెల్లించే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉందన్నారు. అగ్రిగోల్డ్‌ను పేద ప్రజలు తమ ప్రయోజనల కోసం తమ బిడ్డల వివాహాల కోసమని, చదువుల కోసం, భవిష్యత్తులో ఉపయోగపడుతాయని అగ్రిగోల్డ్‌లో డబ్బులు చెల్లిస్తే కంపెనీ మోసం చేసిందన్నారు. కంపెనీ ఆస్తులను ప్రభుత్వం అటాచ్ చేసుకుందని, వెంటనే ఆస్తులను అమ్మి బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధిఇతులు మహేంద్ర, గుద్దిరెడ్డి, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షానవాజ్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, తెలుగు యువత ఉపాధ్యక్షులు షాకీరుల్లాఖాన్, మైనార్టీ నాయకులు బాబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ పోస్టులో కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నం...!

### చేతకానప్పుడు ఆ పోస్టు ఎందుకు తీసుకున్నావని ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆగ్రహం - అయినా కూడా కొనసాగేందుకు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల చుట్టు ప్రదిక్షణలు - ఇదీ అనంతపురం జిల్లా విద్యాశాఖ లోని ఓ ఏడి తీరు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
ఆయన ఒక ఏడి. ఆయనకు ఉన్న ఫలంగా జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. కానీ పైకి మాత్రం తనకు అదనపు బాధ్యతలు వద్దు అని ప్రచారం చేస్తూ....లోలోపలు మాత్రం ఆ పోస్టులో తానే కొనసా గేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.
అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న యం.సాయిరాంకు ఆగస్టు మూడో వారంలో బ్రెయిన్ స్రోక్ రావడంతో ఆయన మెడికల్ లీవ్‌లో ఉన్నారు. అయితే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఏడికి జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ కమీషనర్ ఆగస్టు నాలుగో వారంలో ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ ఏడి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ అదనపు బాధ్యతలు తనకు వద్దు అని తనను కలవడానికి వచ్చే ఉద్యోగులు, టీచర్లతో పైపైకి చెబుతున్నట్లు సమాచారం. కానీ ఆయన ఆ పోస్టులో తానే కొనసాగేందుకు లోలోపల తీవ్రంగా ప్రయత్నా లు చేస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. అయితే ఇటీవల ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆ ఏడికి అదనంగా అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలేదని గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు చేతకానప్పుడు ఆ పోస్టు ఎందుకు తీసుకున్నావని మొహం మీదనే అన్నారు. అయితే అప్పుడు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఎంఈవోలు, ఒక పిఎస్‌హెచ్‌ఎంలపై ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ చేశారు.
మరో ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేశారు. అయితే ఓ ప్రజా ప్రతినిధి ఒత్తిడితో ఆ ఇద్దరు టీచర్ల సస్పెన్షన్‌ను రెండు రోజుల్లోనే ఎత్తివేశారు. దీనిని ఆ ఏడి అసరాగా చేసుకొని కొన్ని ఉపాధ్యాయ సంఘాల ద్వా రా కొందరు ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్ళి తాను ఆ పోస్టు లో కొనసా గడానికి సహకరించాలని కోరి లెటర్లు కూడా ఇప్పించుకొని ఆ శాఖ ఉన్నతాధికారులకు పంపిం చినట్లు పలువురు విద్యాశాఖ ఉద్యోగులు,టీచర్లు బహిరం గంగా చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఆ ఏడి ఆ శాఖ రాష్ట్ర స్థాయి సమావేశాలకు వెళ్ళినప్పుడల్లా అక్కడ కొందరి ఉన్నతాధికారులను కలిసి తాను ఆ పోస్టులో కొన సాగడానికి సహకరించాలని కోరితే...తన పోస్టుకు ఎలాంటి ఢోకా లేదని చెప్పినట్లు ఆయన తన సన్నిహితులతో చెప్పుకుంటు న్నట్లు సమాచారం. ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆ ఏడి అదనపు బాధ్య తలకు అర్హుడు కాదని చెప్పినప్పటికీ కూడా ఆయనకు ఆ శాఖ రాష్ట్ర కార్యాల యంలోని కొందరు రాష్ట్ర స్థాయి అధికారులు సహకరిస్తుండటం గమనార్హం. దీనిని బట్టి చూస్తే ఆ ఏడి తన అదనపు బాధ్యతలు కోసం ఏ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. దీనిపై వివరణ అడిగేందుకు ఆ ఏడికి విలే ఖర్లు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.



అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం

# గురుకుల పాఠశాలలో ఏజెన్సీల మాటున కోట్లాది రూపాయలు దండుకుంటున్న ఏజెన్సీలు

### ... ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం.

కణేకల్లు, డిసెంబర్ 09 ప్రభాతవార్త:
గురుకుల పాఠశాలలో ఏజెన్సీలు కోట్ల కొద్ది రూపాయలు దండుకుంటున్నారని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ఆరోపించారు. శనివారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 13జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కర్స్ ఆవేదన ఎవరితోనైనా చెప్పితే ఉద్యోగాలు తొలగిస్తామంటూ కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత జరుగుతున్నా అంబేద్కర్ గురుకుల విద్యాశాఖ అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు.
2018లో సేవా సుప్రీం, ఎస్ఎస్ఆర్ అనే ఏజెన్సీ కింద సెక్యూరిటి గార్డ్స్, స్లీపింగ్ స్కావెంజర్స్‌నిచేస్తారు కానీ ప్రభుత్వ నిబంధనలను ప్రకారం కాంట్రాక్ట్ బేసిక్ కింద గానీ రెగ్యులర్ పోస్టులు కానీ ఏజెన్సీ కింద కానీ వారికి విధుల్లోతీసుకునేటప్పుడు జాయినింగ్ ధృవీకరణ పత్రాలతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కోసమై తెలిపిన వివరాల మేరకు ఇవన్నీ పాటిస్తున్నారన్నారు. కానీ ఈ ఏజెన్సీలు మాత్రం ఇవేమీ పాటించకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. ఏజెన్సీ వారు జీతబత్యాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు కాంట్రాక్టు ఉద్యోగులపై కోట్లాది రూపాయలు దండుకోవడంతో పాటు ఎవరైనా పై అధికారికి ఫోన్‌చేసినా జాతాలఉ అడుగితే విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వీటిపై రాబోవు రోజుల్లో అంబేద్కర్ గురుకుల పాఠశాల సొసైటి సెక్రటరి దృష్టికి, కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి తర్వలోనే గురుకుల పాఠవాల వర్కర్స్‌ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు ఆంజి, మల్లేష్, వంశీ, విజయ్, చిన్న, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సువార్త ఉజ్జివ కూటమి




మాట్లాడుతున్న ప్రవక్త జోసెఫ్ కాకర



కార్యక్రమానికి హాజరైన క్రిస్టియన్ సోదరులు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
యేసుక్రీస్తు జననంలోకానికి వెలుగులు, ప్రవక్త, జోసెఫ్ కాకర కళ్యాణదుర్గం అగాపే కల్వారి చర్చిలో ఏర్పాటు చేసిన రెండు రోజుల సువార్త ఉజ్జివకుటలలో ప్రసంగించడానికి విశాఖ పట్నంకు చెందిన దైవజనులు ప్రవక్త జోసెఫ్ కాకర మాట్లాడుతూ.. యేసు క్రీస్తు పుట్టుక లోకానికి వెలుగులు పాపికి రక్షణ ఆయనను వెంబడించి ఆయన మార్గంలో పయనించి పరలోకం చేరాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ స్టువర్ట్ బసవరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి పాల్గొని ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చర్చ్ కమిటీ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, రోజ్లీ రాజేష్ పాస్టరమ్మ పుష్ప, పాస్టర్స్ రూబెన్, శాంతరాజు, జాన్‌పాల్, సంతోష్, తదితరులు వందలాది మంది విశ్వాసులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు 1.50 కోట్ల విడుదల చేయాలి

### - మెస్ చార్జీలను 1200 నుంచి 1800కు పెంచాలి - జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి - హాస్టల్ మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలి - జిల్లా వ్యాప్తంగా హాస్టల్ సర్వేలో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో హాస్టల్ సర్వే - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రమణయ్య కుళ్లాయిస్వామి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసంత గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా హాస్టల్‌లో సర్వేలో భాగంగా ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హాస్టల్ సర్వేలు చేస్తూ హాస్టల్ నిద్రలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా అనంతపురం నగరంలో ఈ రోజు డిఆర్‌డిఏ వద్ద ఉన్న ఎస్సీ హాస్టల్‌లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రమణయ్య కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు గత సంవత్సరం డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం అందించలేదని తెలిపారు. ఒక్కో విద్యార్థికి 150 రూపాయలు చొప్పున ప్రతినెల చెల్లించేవారు అలా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు 1.50 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి మంజు, నగర నాయకులు పవన్ సామ్యూల్ రారాజు అశోక్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు...



వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న షేక్ మహ్మద్ ఆసీఫ్

నంబులపూలకుంట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గౌకనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ కుమారుడు షేక్ మహమ్మద్ ఆసీఫ్ డెంగ్యూ జ్వరం సోకి చికిత్సకు సరి పడా డబ్బులు లేక ఎవరైనా దాతలు ఆర్థికసహాయం చేస్తారని ఎదురు చూస్తున్నారు. వివరాలలోకి వెళితే గౌకనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ కుమా రుడు షేక్ మహమ్మద్ ఆసీఫ్ గత వారం రోజులగా డెంగ్యూ జ్వరంతో భాదపడుతూ వేలూరు సిఎం సి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి తండ్రి షేక్ ఇస్మాయిల్ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిం చుకూంటున్నారు. గత వారం రోజుల నుండి తన కుమారుడు మహమ్మద్ ఆసీఫ్ డెంగ్యూ జ్వరంతో బాధపడుతుండటంతో వైద్య ఖర్చుల కోసం తనవద్ద ఉన్న నగా, నట్రా అమ్మి ఇప్పటికే దాదాపు రూ.6లక్షల వరకు ఖర్చు చేశారు, అయినా తన కుమారునికి నయం కాకుండా వెంటిలేషన్ పైనే చికిత్స పొందుతున్నాడు. తన కుమారుడిని బ్రతికించుకోవడానికి తండ్రి ఇస్మాయిల్‌కు ఇంకా రూ. 3లక్షల దాకా డబ్బులు కావాల్సి ఉంటుంది. కానీ వారి వద్ద ఏమాత్రం డబ్బు, ఆస్థి లేదని ఎవరైనా ఆర్థిక సహాయం చేసి నా కొడుకు మహమ్మద్ ఆసీఫ్ ప్రాణాలు కాపాడవలసిందిగా తండ్రి కోరుతున్నాడు.

04ATP09_04ATP09.qxd 09-12-2023 PM 10:59 Page 1



# మెగా జాబ్ మేళాతో 330 మందికి ఉద్యోగ అవకాశాలు


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం


ఎంపికైన విద్యార్థులు

రాపా _డు, డిసెంబర్ 9 ప్రభాతవార్త
మండల పరిధిలోని హంపాపురం సమీపాన ఉన్న వెంకటేశ్వర ఇన్స్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వ హిం చినట్లు కళాశాల కరస్పా ండెంట్ విబిఆర్.శర్మ, వైస్ చైర్మన్ వెన్నె పూ స రవీంద్రరెడ్డి, చైర్మన్ బివి. కృష్ణారెడ్డి తెలిపారు. కళాశాల ఎండి వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, కళాశాల సిఈఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సి పాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. చాలా మంది యువతి యువకులు వారి చదివిన చదువులకు సరైన ఉద్యోగ అవకాశం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. అంతేకాక వారి కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉంటుంది. అలాంటి సమయంలో ఈ జాబ్ మేళా నిరుద్యోగులకు మంచి అవకాశం అని తెలిపారు. ఈ జాబ్ మేళాకి వివిధ కాలే జీల నుంచి 880 మంది పాల్గొనగా 330 మందికి ఉద్యోగ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు విద్యార్థులు ఉండే పరిస్థితి విద్యార్థులు ఉండే పరిస్థితి పాల్గొన్నారు.

## నేడు కుంచిటీ ఒక్కలిగ కుల బాంధవులు తరలిరండి


విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న నాయకులు

అమరాపురం,డిసెంబర్ 9,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అమరాపురం గ్రామం నందు కేంపే గౌడ,బనమయ్య జయంతి కార్యక్రమం ఒక్కలిగ సేవాసమితి,కేంపే గౌడ యూత్ ఆధ్వర్యంలో కుంచిటి ఒక్కలిగ కుల బాంధవుల సహకారంతో భిరీ ఎత్తున జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.ఒక్కలిగ సేవాసమితి వారి సహకారంతో అమరాపురంలో నిర్మించిన సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగింది.అందుకు గాను కుల బాధవులు గ్రామాల నుండి ప్రతి ఒక్కరూ నేడు జరగబోయే కార్యక్రమానికి భారీ సంఖ్యలో పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ తప్పక తరలివచ్చి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
కదిరి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను శనివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్దారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆరోగ్యశ్రీలో లబ్ది కానటువంటి వివిధ జబ్బులతో బాధప డుతూ ప్రైవేట్ వైద్య శాలలో చికిత్స లు పొందిన లబ్దిదారులకు రూ.7.95 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యల్లనూరు మండలంలో పర్యటించిన మాజీ మంత్రి శైలజానాథ్


గ్రామంలో పర్యటిస్తున్న మాజీ మంత్రి శైలజానాథ్

యల్లనూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త
మండలంలోని కోడుమూర్తి, పిఎం కొండాపురం, చిలమకూరు గ్రామాల్లో శనివారం మాజీ మంత్రి శైలజానాథ్ పర్యటించారు. ముం దుగా గ్రామాల్లోని ప్రజలను పలు కరించుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ చూసినా డ్రైనేజి సమస్య వుందని, ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై నీరు నిల్వ వున్నా అధికారులు పట్టించు కోలేదన్నారు. మేము అధికారంలో వున్నప్పుడు ఎలా వున్నాయి, ఇప్పుడు ఎలా వున్నాయి అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీకి సిద్ధమవుతుండడంతో ప్రజల మద్దతు కూడగట్టేందుకు పర్యటన చేస్తున్నట్లు ఆయన వర్గీయులు తెలిపారు. ఆయన వెంట విష్ణునారాయణ, రామచంద్రయాదవ్, సత్యాలు సతీష్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

## 17న టిటిసి పరీక్ష

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
ఈ నెల 17న టిటిసి థియరీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డిఈఓ వి.నాగరాజు, ఏసి గోవిందనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మ ధ్యాహ్నం 1 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు, 1:00 అలాగే 3:30 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు మూడు సెషన్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్‌లో విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకో వాలన్నారు. పరీక్షా కేంద్రంగా అనంతపురంలో మొదటి రోడ్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరా ములు నగర పాలక ఉన్నత పాఠశాలను ఎంపిక చేశామని తెలిపారు. కావున విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రంకు హాజరు కావాలని కోరారు.

## రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులుగా సింగం సదాశివరెడ్డి నియామకం


సదాశివరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త
బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సింగం సదాశివరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం నగరానికి చెందిన సింగం సదాశివరెడ్డి, గత మూడు సంవత్సరాలుగా బిజెపి బలోపేతంలో భాగంగా శింగనమల అసెంబ్లీ నియోజకవర్గంలో కీలకంగా పని చేస్తున్నారు. పార్టీకి ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ రాష్ట్ర క ౌన్సిల్ సభ్యులుగా రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా సింగం సదాశివరెడ్డి మాట్లాడుతూ.. బిజెపిలో ఒక సామాన్య కార్యకర్తగా నపి చేయాలన్న ఆకాంక్షతో తాను కొనసాగుతున్నానన్నారు. తన సేవలను గుర్తించి ఏకంగా రాష్ట్ర కమిటీలో నియమించడం పార్టీకి మరింత సేవ చేసే అదృష్టంగా తాను భావిస్తున్నానన్నారు. జిల్లాలో బిజెపి బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా రాష్ట్ర నేతలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలి యజేశారు.

## ఎంఎల్‌సిని పరామర్శించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


ఎంఎల్‌సి శివరామిరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డిని శని వారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరె డ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. అనా రోగ్యం కారణంగా ఎంఎల్‌సి సతీమణి ఉమా మృతి చెందిన విష యం తెలిసిందే. దీంతో ఎమ్మెలే కేతిరెడ్డి పెద్దారెడ్డి వజ్రకరూరు మం డలం కొనకొండ్లలోని ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి నివాసా నికి చేరుకుని ఆయనను పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

## జగనన్న గోరుముద్ద పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

### - ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ లక్ష్మణ్‌కుమార్


గురుకుల పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
శనివారం రావులపాడు గురుకుల పాఠశాలను సందర్శించిన ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ లక్ష్మణ్ కుమార్ ఈ సంద ర్భంగా ఆయన విద్యార్థులను భోజన వసతుల గురించి అడిగి తెలుసుకు న్నారు. భోజనం తయారీ విధానా న్ని దగ్గరుండి పరిశీలి ంచి శుభ్రత పాటించాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జగనన్న గోరుముద్ద పథకం ఎక్కడ నిర్వీర్యం కాకూడదని వార్డెన్‌కి సూచించారు. పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన చెప్పుకొచ్చారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్ ,డిసెంబర్ 9,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతా పరెడ్డి ఆదేశాల మేరకు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఠనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కావు గాజుల వాసు,వడ్ల ఆంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్, ఉరవకొండ అమర్నాథ్,ఎస్సీ సెల్ నాయకులు మురళి,నగర మైనార్టీ అధ్యక్షు లు శర్మాస్ వలి,బి.రామాంజనేయులు,రాజీవ్ కాలనీ ప్రసాద్ రెడ్డి,జాకీర్, జాఫర్ తదితరులు సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమంలో పాల్గొని, సోని యా గ్ధాఈ ఆయురారోగ్యలను భగవంతుడు ప్రసాదించాలని కోరడం జరిగగి ంది.థసోనియా గాంధీ పార్టీకి చేసిన సేవలను గుర్తించి అడుగుజాడల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ జలోపేతం చేయాలని పార్టీ నాయకులు,కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉంటూ పార్టీని అభివృద్ధి చేయాలని తెలిపారు.

# పండ్ల అలంకరణలో దర్శనమిచ్చిన అయ్యప్ప

### - శరణు ఘోషతో మార్మోగిన కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం అయ్యప్ప దేవాలయం
### - 41 రోజులపాటు అన్నదాన సేవ


పండ్ల అలంక రణలో దర్శన మిస్తున్న అయ్యప్ప స్వామి


స్వామివారిని దర్శించుకుంటున్న అయ్యప్ప మాలధార భక్తులు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం అయ్యప్ప దేవాలయంలో శనివారం అయ్యప్పస్వామి శరణు ఘోషలతో మారో ్మగింది. స్వామి వారికి వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరిం చారు. దీంతో స్వామివారు ఆకర్షణీయంగా దర్శనమిచ్చారు. స్వామి వారి భక్తి పాటలతో ఆలయం దద్దరిల్లింది. ఈ సందర్భంగా గురుస్వామి లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, ఆంజినేయులు, వెంకటరమణ, రామదాసు స్వాములు మాట్లాడుతూ.. నవంబర్ 16వ తేది నుంచి ఈ నెల 26వ తేది వరకు 41 రోజులపాటు అయ్యప్ప సన్నిధానంలో అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 15వ తేది నుంచి అయ్యప్ప స్వామి వారి బ్రహ్మో త్స వాలు మొదలై 20వ తేది ముగుస్తాయని, 16వ మహా కలశం పడి పూజ కార్యక్రమం దేవాలయంలో నిర్వహిస్తునట్లు చెప్పారు. అంతేకాకుండా అయ్య ప్ప స్వామి గ్రామ ఉత్స వం అంగ రంగ వైభవంగా జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుర వీధు లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వా ములు గుజ్జల లక్ష్మణ్, ఎఎంసి శ్రీనివాసులు, మహేష్, ఆనందరెడ్డి, రాజశేఖర్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎన్నికలకు సంసిద్ధం కావాలి.. ఆల్ మేవా


మాట్లాడుతున్న షేక్‌షావలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వె ల్ఫేర్ అ సోషియేషన్ (ఆల్‌మేవా) రాష్ట్రస్థాయి నూతన కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 25న కర్నూల్‌లో జరగ నున్నందున ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న ముస్లిం మైనార్టీ క్రిష్టియన్ ఉద్యోగులు సంసిద్ధులై హాజరు కావాలని జిల్లా ఆల్ మేవా అధ్యక్షులు వై.షేక్ షావలి కోరారు. శనివారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న జిల్లా ట్రెజరరీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆల్ మేవా జిల్లా కార్యవర్గ సమా వేశం జరిగింది. తొలుత నంద్యాలలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.12 కోట్ల వ్యయంతో 6 నూతన ఉర్దూ జూనియర్ కళాశాల, మైనార్టీ వసతి గృహం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, సద్భావన బిల్డింగ్, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థినీ, విద్యార్థుల నూతన భవనాల నిర్మాణానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఆల్ మేవా సం ఘం తరపున ప్రత్యేక కృతజ్ఞ త లు, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముస్లిం మైనార్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలపై చర్చించారు. ఈ సమా వేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఫక్రు ద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫరూక్ అహ్మద్, కోశాధికారి దౌలా, ఉపా ధ్యక్షులు జిలాన్, అశ్రఫ్ అలీ, ఏఎం బాషా, అన్వర్ అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భావం

### - రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు 175కి 175 స్థానాలు వైసీపీవే
### - కట్టెపోగు బసవరావు పాదయాత్రకు ఎంపీపీ భోగాతి ఘనస్వాగతం


.కట్టెపోగు బసవరావు పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న ఎంపీపీ భోగాతి

పామిడి, డిసెంబర్ 09 ప్రభాతవార్త
ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేరొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కార్యక్రమానికి మద్దతుగా ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకూ కట్టెపోగు బసవరావు చేపట్టిన పాదయాత్ర శనివారం పామిడికి చేరుకోగా గజరాంపల్లి వద్ద ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి ఘనస్వాతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నతోనే ప్రజాభ్యున్నతి సాధ్యం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 100 శాతం నెరవేరుసూ_ ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం గర్వకారణం అని తెలియజేశారు. రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అడ్రస్‌లు గల్లం తు అవుతాయని 175కి 175 స్థానాలను వైసీపీ కైవసం చేసు కుని తిరుగులేని శక్తిగా ఆవిర్భ విస్తుందని ఎంపీపీ భోగాతి ము రళీ మోహన్‌రెడ్డి జోస్యం చెప్పా రు. ఈకార్యక్రమంలో వైసీపీ కిసాన్‌సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రె టరీ బెల్లాల రమణారెడ్డి, నాయ కులు తంబళ్ళపల్లి వెంకట్రామిరెడ్డి, రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 3 గోల్డ్ మెడల్స్ సాధించిన గుత్తి పిఆర్‌ఆర్ కాలేజ్ విద్యార్థి..


గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పిఆర్ ఆర్ ఎంబిఏ కళాశాల విద్యార్థి ఎస్కేయూనివర్సిటీ నిర్వహిస్తు న్నటువంటి ఆటల పోటీలలో అన ంతపురం ఎస్కేయూ గ్రౌండ్‌లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో పిఆర్‌ఆర్ ఎంబిఏ కళాశాల మొదటి సంవత్స రం చదువుతున్నటువంటి విద్యా ర్థి జె.జయసాయి సుభాష్ రన్నింగ్‌లో 400 మీటర్స్‌లో ప్రథమస్థానం విజే తగా, 800 మీటర్లలో ప్రథమ స్థానం విజే తగా, అదే విధంగా త్రో డిస్క్‌లో ప్రథమ స్థానం ప్రతిభ కనబర్చడంతో మూడు గోల్డ్ మెడల్స్‌ను సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్‌ఆర్ ఎంబిఏ కళాశాల యాజమాన్యం డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి, సింధూర, క్యాంపస్ ఇన్‌చార్జ్ సంపత్‌రెడ్డి, ఎంఆర్ శ్రీకాంత్‌రెడ్డి, గోల్డ్ మెడల్ సాధించినటువంటి విద్యార్థికి అభినందనలు తెలపడం జరిగింది. అదే విధంగా క్రీడా రంగంలో విద్యార్థులను ఉన్నత భవిష్యత్తు కోసం తీర్చి దిద్దుతున్నటువంటి పిటి రవికుమార్‌ని అభినం దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఆర్ ఎంబిఏ కళాశాల ప్లేస్‌మెంట్ ప్రతినిధి బాబా ఫక్రు ద్దీన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నాగార్జున


నాగార్జున

అనంతపురం,
డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘానికి చెందిన యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నల్ల పోతుల నాగార్జునను నియమించినట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయ డాక్టరు విక్రంనాయుడు తెలిపారు. ఈ మేరకు శనివారం నియామక ఉత్తర్వులను నాగార్జు నకు అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపివిబిఎస్ యూత్ వింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించామని, ఆయ న మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధి కారత అనే లక్ష్యం కోసం పోరాడాలని అన్నారు. ఎపివిబిఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులయిన నల్లపోతుల నాగార్జున మాట్లాడు తూ రాష్ట్ర నాయకత్వం తమపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని అన్నారు. రాష్ట్ర నాయకుల సూచనల మేర కు సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సంఘాలను ఏర్పాటు చేసి సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధికారత అనే లక్ష్యం కోసం పోరాడుతానని తెలిపారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

## ముస్లిం పురోభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### - ముస్లిం మైనార్టీ నాయకులు



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమని జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్ బాషా పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బ న్ పార్టీ కార్యాలయంలో మీడి యా సమావేశంలో జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్ బాషా, జేయం బాషా, సైబుద్దీన్, అజీజ్, రఫీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముస్లింలపై దాడులు పెరిగి పోయాయని, ఇటీవల ధర్మవరంలో చేనేత కార్మికుడు ఇలాయాజ్ దాడి చేయడం, రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు జరుగుతు న్నాయ న్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో ముస్లింల అభివృద్ధికి అనేక పథకాలు చేపట్టడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకాల న్నింటినీ రద్దు చేసిందన్నారు. నగరంలో అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మసీ దుల నిర్మాణానికి, ముస్లింల అభివృద్ధి కృషి చేశారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ముస్లింల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ


బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
నగరంలోని పలు డివిజన్లలో బా బు షూరిటీ భవిష్యత్తుకు గ్యారె ంటీ కార్యక్రమం నిర్వహించారు. శనివా రం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశా ల మేరకు 44, 2వ డివిజన్లలో బాబు షూరి టీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా ప్రజలకు సూప ర్ సిక్స్ పథకాల గురించి వివరిం చి గ్యారెంటీ బాండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, యూనిట్ ఇన్‌చార్జ్ రామునాయక్, 44వ డివిజన్ అధ్యక్షులు గడ్డం మహేష్, 60వ బూత్ ఇన్‌చార్జ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.